# ఉమెన్స్ కాలేజీలో ఫ్యాషన్ డిజైనింగ్ కోర్సు ప్రారంభం

ఖమ్మం ఎడ్యుకేషన్, ఆగస్టు 10 : నగరంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఈ విద్యాసంవత్సరం నుంచి బీఎస్సీ ఫ్యాషన్ డిజైనింగ్, టెక్నాలజీ కోర్సును ప్రయోగాత్మకంగా ప్రవేశ పెట్టినట్లు ప్రిన్సిపాల్ పద్మావతి గురువారం తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం మహిళా సాధికారతను పెంపొందించేందుకు కృషి చేస్తున్నదన్నారు. అందులో భాగంగా రాష్ట్రంలోని మూడు డిగ్రీ కళాశాలల్లో నూతన కోర్సులను అందుబాటులో తెచ్చిందన్నారు. దోస్త్ చివరి రిజిస్ట్రేషన్ ద్వారా ఈ కోర్సులో ప్రవేశాలు పొందవచ్చని ఆమె పేర్కొన్నారు.

## మహిళా డిగ్రీ కళాశాలకు ఫ్యాషన్ డిజైనింగ్ కోర్సు మంజూరు

ఖమ్మం విద్యావిభాగం, న్యూస్‌టుడే: ఖమ్మం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలకు ఈ విద్యా సంవత్సరం ఫ్యాషన్ డిజైన్ అండ్ టెక్నాలజీ కోర్సు మంజూరైనట్లు కళాశాల ప్రిన్సిపల్ జి. పద్మావతి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి కలిగిన విద్యార్థులు ఈనెల 13లోగా దోస్త్ ఆన్‌లైన్ సర్వీసెస్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు.

EENADU



# మహిళలు అన్ని రంగాల్లో ఉన్నత స్థాయికి ఎదగాలి

**రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్**



**ప్రజాపక్షం/ ఖమ్మం సిటీ :** మహిళలు అన్ని రంగాలలో రాణించాలని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ తెలిపారు. శనివారం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో జరిగిన కార్యక్రమానికి హాజరైన మంత్రి అజయ్‌కుమార్‌కు ఘన స్వాగతం పలికారు. నూతనంగా కళాశాలలో ప్రవేశం పొందిన విద్యార్థులకు కళాశాల ప్రస్తుత విద్యార్థులు అనవాయితీగా నిర్వహించే స్వాగతోత్సవ కార్యక్రమంలో మంత్రి అజయ్‌కుమార్ పాల్గొని మాట్లాడారు. మహిళలు చదువుకుని జ్ఞానంతో పాటు ధృతిని పొందుతూనే మహిళా సాధికారతను సాధించ గలరని సాధికారతతో పాటు ఆత్మస్థైర్యాన్ని కూడా కలిగి ఉండాలని తెలిపారు. ప్రపంచంలో ప్రసిద్ధిగాంచిన భారత మాజీ ప్రధాని ఇందిరాగాంధీ, తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి జయలలిత, ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి మాయవతి, పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతబెనార్జీ తదితర మహిళలను విద్యార్థినులు, మహిళలు స్ఫూర్తిగా తీసుకుని అన్ని రంగాలలో రాణించాలన్నారు. మహిళలు రాజకీయాల్లో ప్రవేశించి స్వాతంత్ర్యంగా ఎదిగినప్పుడే సమాజంలో లంచగొండితనం, వారసత్వ రాజకీయాల వంటి రుగ్మతలు తొలగుతాయన్నారు. 2021 నుంచి 2022 విద్యా సంవత్సరంలో వివిధ సబ్జెక్టుల్లో పిజి సీట్లు పొందిన విద్యార్థినులకు మంత్రి మెమెంటోలను అందజేశారు. అనంతరం కళాశాలకు పలు పురు నిధి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం నగర పాలక సంస్థ మేయర్ పునుకొల్లు నీరజ, సుడా ఛైర్మన్ బచ్చు విజయ్‌కుమార్, కళాశాల ప్రిన్సిపాల్ డా॥ జి. పద్మావతి, కార్పొరేటర్ రాంమోహన్‌రావు పాల్గొన్నారు.

ధ్వని | జనరల్

# నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో సద్భావనా దివాస్











ఖమ్మం బ్యూరో,ధ్వని న్యూస్:నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో డివైఓ అన్వేష్ చింతల గారి ఆదేశాల మేరకు, అకౌంటెంట్ భానుచందర్ గారి ప్రోత్సాహంతో, పువ్వాడ నగర్ జాగృతి యూత్ అసోసియేషన్ ప్రెసిడెంట్ షారుక్ ఇమ్రాన్ ఆధ్వర్యంలో భారతదేశ మాజీ ప్రధాని అయినటువంటి రాజీవ్ గాంధీ జయంతిని పురస్కరించుకొని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో సద్భావనా ??దివాస్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది .

ఇందులో భాగంగా రాజీవ్ గాంధీ గారి చిత్రపటానికి పూలమాలనివేసి వారి గొప్పతనం గురించి విద్యార్థులకు వివరించి ఆయన లాగా అందరూ భారతరత్న లాగా ఎదగాలని విద్యార్థులకు తెలియజేసి సద్భావనా ??దివాస్ ప్రతిజ్ఞ చేసి ర్యాలీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సుష్మ స్వరాజ్ అనే విద్యార్థిని పాడిన దేశభక్తి గేయాన్ని మెచ్చుకొని నెహ్రూ యువ కేంద్ర అకౌంట్స్ మరియు ప్రోగ్రామ్ అధికారి శ్రీ కమ్మర్లపు భానుచందర్ మెచ్చుకొని నగదు బహుమతి అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల బృందం ప్రిన్సిపాల్ డాక్టర్ పద్మావతి, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్స్ శ్రీ రామ కుమారస్వామి మరియు శ్రీమతి మర్జియానా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి సహకరించిన కళాశాల యజమానియానికి పువ్వాడ నగర్ జాగృతి యూత్ అసోసియేషన్ వారు కృతజ్ఞతలు తెలిపారు.

---

# విద్యతోనే మహిళసాధికారత: మంత్రి పువ్వాడ

ఖమ్మంఖానాపురంహవేలి,నవంబరు19: చదువుతో మహిళసాధికారతను సాధించవచ్చని రవాణ శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ అన్నారు. శనివారం గాంధీచౌక్ ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాలలో నూతన విద్యార్థులకు స్వాగత కార్యక్రమం నిర్వహించారు. 2021-22 విద్యాసంవత్సరంలో వివిధ సబ్జెక్టులలో పీజీ సీట్లు సాధించిన విద్యార్థులకు మంత్రి మెమొంటోలు అందించారు. 2020-21 విద్యాసంత్సరానికి కళాశాలకు ప్రతాపనేని నవీన్ రూ.3.70లక్షలు, 2021-22 విద్యాసంవత్సరానికి రూ.4లక్షలను కళాశాల ప్రిన్సిపల్‌కు అందించారు. కళాశాల పూర్వవిద్యార్థి అయిన స్వర్గీయ మల్లిక పేరిట మల్లికచారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఏటా ఇద్దరు విద్యార్థులకు ప్రోత్సాహకాలు అంది స్తున్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ పునుకొల్లు నీరజ, కళాశాల ప్రిన్సిపాల్ జి.పద్మావతి పాల్గొన్నారు.

---

# ఓటు విలువను,ప్రాధాన్యతను విద్యార్థినులకు సవివరంగా వివరించిన కలెక్టర్ గౌతమ్

ఖమ్మం కలక్టరేట్,నవంబర్9(జనంసాక్షి)

ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు చాలా అమూల్యమైనదని, 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకు లందరు ఓటరుగా నమోదు అయి తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. బుధవారం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఓటరు నమోదు, ఆవశ్యకతపై ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ విద్యార్థినీలకు అవగాహన కల్పించారు. యువ ఓటర్ల నుద్దేశించి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా తమ పేర్లను నమోదు చేసుకొని ఓటుహక్కు పొందాలన్నారు. భారత దేశ ప్రజాస్వామ్య వ్యవస్థలో రాజ్యాంగం హక్కులతో పాటు విధులు, బాధ్యతలను కల్పించిందని అందులో ఓటు హక్కు వినియోగించుకోవడం ప్రతి పౌరుని బాధ్యత అని ఆయన అన్నారు. ఓటరు నిర్భయంగా ఎటువంటి ఒత్తిళ్ళు, ప్రలోభాలకు లొంగకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కలెక్టర్ అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు అయ్యేందుకు ఎన్నికల సంఘం స్వీప్, ఓటరు అక్షరాస్యత కార్యక్రమాల ద్వారా ఓటరు అవగాహన చైతన్య కార్యక్రమాలను నిర్వహిస్తున్నదని, ఓటరు జాబితా సవరణ నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని, ఓటరు హెల్ప్ డెస్క్ ఆన్లైన్ ద్వారా ఓటరుగా నమోదు అయ్యే సౌలభ్యం కల్పించిందని, సంబంధిత యాప్ లో, వెబ్సైట్ల ద్వారా ఓటరు నమోదుకు దరఖాస్తు చేసుకో వచ్చని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. కళాశాల ఆవరణలో ఆడిటోరియం నిర్మాణం పనులను కలెక్టర్ పరిశీలించి త్వరితగతిన పూర్తి చేసి వినియోగంలోకి తేవాలని అధికారులను ఆదేశించారు.అనంతరం ప్రభుత్వ మహిళా జూనియర్ కళాశాలను సందర్శించి విద్యార్థుల సంఖ్య, విద్యాబోధన అంశాలను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థినులకు కలెక్టర్ సలహాలు చేశారు. పోటీతత్వంతో నిర్దేశించుకున్న లక్ష్య సాధనకు కృషి చేయాలని అన్నారు. ఇంటర్ విద్యార్థినిలు సైతం వచ్చే సంవత్సరంలో మీకు ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం ఉటుందని ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని అన్నారు. విద్యార్థినిల సంఖ్యకను గుణంగా రెండు తరగతి గదులు ఆవశ్యకతను ప్రిన్సిపల్ తెలియజేయడంతో ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టర్ తెలిపారు.స్వీప్ నోడల్ అధికారి శ్రీరామ్, ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ జి.పద్మావతి, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ శారధ, అధ్యాపకులు అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు.



# విద్యార్థినులు ఆర్థిక శక్తిగా ఎదగాలి: మంత్రి పువ్వాడ

ఖమ్మం ఎడ్యుకేషన్, నవంబర్ 19 (ప్రభ న్యూస్): విద్యార్థినీలు ఉన్నతంగా చదివి ఆర్థికశక్తిగా ఎదగాలని రాష్ట్రరవాణాశాఖమంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ అన్నారు. స్థానిక ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాల ఫ్రేషర్స్‌డే వేడుకలకు శనివారం ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఉమెన్స్ డిగ్రీ కళాశాలకు ఎంతో విద్య చరిత్ర ఉన్నదని ఈ కళాశాలలో చదవడం గొప్ప విషయమని తెలిపారు. ఈ కళాశాలలో విద్యాభ్యాసం పూర్తిచేసిన వారు దేశ విదేశాల్లో ఉన్నతస్థాయిలో ఉన్నారన్నారు. అలాంటి వారిని స్ఫూర్తిగా తీసుకొని ఉన్నతస్థాయికి ఎదగాలని సూచించారు. కళాశాల ప్రిన్సిపాల్ పద్మావతి అధ్యక్షతన జరిగిన ఈ వేడుకల్లో నూతన విద్యార్థులకు ఘనంగా ఆహ్వానం పలికారు. సభానంతరం విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు అందరినీ హుషారెత్తించాయి. ఈ కార్యక్రమంలో మేయర్ పునుకొల్లు నీరజ, సుడాచైర్మన్ బచ్చు విజయ్‌కుమార్, అధ్యాపకులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్

Date: 20/11/2022, Edition: Khammam, Page: 3
Source : https://epaper.prabhanews.com/

# పేదల కోసమే బస్తీ దవాఖానలు



బస్తీ దవాఖానాలో మందులను పరిశీలిస్తున్న మంత్రి పువ్వాడ



ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మాట్లాడుతున్న మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్

డ్రైన్ల నిర్మాణానికి ప్రతి డివిజన్‌లో రూ.లక్షలతో పనులు చేపట్టినట్లు చెప్పారు. కార్యక్రమంలో మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ బచ్చు విజయ్‌కుమార్, కమిషనర్ ఆదర్శ్ సురభి, కార్పొరేటర్లు పల్లెబోయిన భారతి, పబ్లిక్‌హెల్త్ ఈఈ రంజిత్, డీఈ రంగారావు తదితరులు పాల్గొన్నారు.

### మహిళలు ఆత్మస్థైర్యంతో ముందుకెళ్లాలి : మంత్రి అజయ్‌కుమార్

ఖమ్మం ఎడ్యుకేషన్, నవంబర్19 : మహిళలు ఆత్మస్థైర్యంతో ముందు సాగాలని రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ అన్నారు. శనివారం నగరంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ప్రథమ సంవత్సరం విద్యార్థినులకు ఫ్రెషర్స్ డే వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ప్రపంచంలో ప్రసిద్ధిగాంచిన మహిళలను నేటి విద్యార్థినులు స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. మహిళలు రాజకీయాల్లో రాణించాలని ఆకాంక్షించారు. 2021-22 విద్యా సంవత్సరంలో వివిధ సబ్జెక్ట్‌ల్లో పీజీ సీట్లు సాధించిన విద్యార్థినులకు మంత్రి అజయ్ జ్ఞాపికలు అందజేశారు. మేయర్ నీరజ మాట్లాడుతూ విద్యార్థినులు చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణించాలని ఆకాంక్షించారు. ఐబీఎం సీనియర్ అనలిస్ట్ ప్రతాపనేని నవీన్ మహిళా డిగ్రీ కళాశాలకు సోషల్ రెస్పాన్సిబులిటీ కింద 2020-21 విద్యాసంవత్సరానికి రూ.3.70 లక్షలు, 2021-22 విద్యాసంవత్సరానికి రూ.4 లక్షలను కళాశాల ప్రిన్సిపాల్‌కు అందజేశారు. జనవిజ్ఞాన వేదిక ప్రతినిధులు కళాశాల వేదికపై మ్యాజిక్ కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం విద్యార్థినులు నృత్యాలతో అలరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ జీ పద్మావతి, అధ్యాపకులు పాల్గొన్నారు.

# జ్ఞానంతో పాటు ధృతిని పొందితేనే ' మహిళాసాధికారత "ను సాధించవచ్చు

## రవాణా శాఖామాత్యులు పువ్వాడ అజయ్ కుమార్



ఖమ్మం బ్యూరో,నవంబరు,19 (జనంసాక్షి): ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో రవాణా శాఖామాత్యులు పువ్వాడ అజయ్ కుమార్ కు ఘన స్వాగతం లభించింది. నూతనంగా కళాశాలలో ప్రవేశం పొందిన విద్యార్థి నులకు కళాశాల ప్రస్తుత విద్యార్థులు ఆనవాయితీగా నిర్వహించే స్వాగతో త్సవ కార్యక్రమానికి అతిధిగా విచ్చేసిన మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ను కళా శాల ప్రిన్సిపాల్ డా.జి.పద్మావతి, అధ్యాపక బృందం మరియు విద్యార్థినులు ఘనంగా స్వాగతించారు.మంత్రి అజయ్ మాట్లాడుతూ మహిళలు చదువుకొని జ్ఞానంతో పాటు ధృతిని పొందితేనే ' మహిళా సాధికారత "ను సాధించగలరని, సాధికారతతో పాటు ఆత్మస్థైర్యాన్ని కూడా కలిగి ఉండాలని ఉద్బోధించారు. అందుకు ఉదాహరణగా ప్రపంచములో ప్రసిద్ధిగాంచిన భారత ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ, తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీమతి జయలలిత, ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి మాయావతి, పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమత బెనర్జీ మొదలయిన మహిళలను నేటి మహిళలు ముఖ్యంగా విద్యార్థినులు స్ఫూర్తిని పొందాలని కోరారు. మహిళలు రాజకీయాల్లో ప్రవేశించి స్వతంత్రంగా ఎదిగినప్పుడే సమాజంలో లంచగొండితనం, వారసత్వ రాజకీయాల వంటి రుగ్మతలు తొలుగుతాయన్నారు. 21-22 విద్యా సంవ త్సరంలో వివిధ సబ్జెక్టులలో

మిగతా 2లో..

జనంసాక్షి 20 Nov 2022 | Page 1
epaper.janamsakshi.org

# ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో నూతన విద్యార్థినిలకు ఘనస్వాగతం



**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్)** ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఫ్రెషర్స్ డే ఘనం గా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి రాష్ట్రరవాణా శాఖామంత్రి వ్వాడ అజయ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్,విద్యార్థులు మంత్రి కి ఘన స్వాగతం పలికారు . నూతనంగా కళాశాలలో ప్రవేశం పొందిన విద్యార్థినులకు కళాశాల ప్రస్తుత విద్యార్థులు ఆనవాయితీగా నిర్వహించే స్వాగతోత్సవ కార్యక్రమానికి మిగతా 2 లో....

నవతెలంగాణ



## ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాలలో ప్రెషర్స్‌డే వేడుకలు

**నవతెలంగాణ - ఖమ్మం కార్పొరేషన్**

ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ప్రెషర్స్ డే వేడుకలు విద్యార్థులందరూ కలిసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కళాశాల ప్రిన్సిపాల్ డా.జి.పద్మావతి, అధ్యాపక బృందం కలిసి మంత్రికి ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి పువ్వాడ మాట్లాడుతూ మహిళలు చదువుకొని జ్ఞానంతో పాటు ధృతిని పొందితేనే ' మహిళా సాధికారత "ను సాధించగలరని, సాధికారతతో పాటు ఆత్మస్థైర్యాన్ని కూడా కలిగి ఉండాలన్నారు. 21-22 విద్యా సంవత్సరంలో వివిధ సబ్జెక్టులలో పిజి సీట్లు పొందిన విద్యార్థులకు మెమొంటోలను మంత్రి పువ్వాడ అందజేశారు. అనంతరం నగర మేయర్ పునుకొల్లు నీరజ మాట్లాడుతూ విద్యార్థినులు విద్యతోపాటు అన్ని రంగాల్లోను రాణించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, కార్పొరేటర్లు రామ్మోహన్‌రావు, కర్నాటి కృష్ణ, కన్నం ప్రసన్నకృష్ణ, గజ్జల వెంకన్న, ప్రభుత్వ మహిళ కళాశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు,

Date: 20/11/2022, Edition: KHAMMAM, Page: 2
Source : https://epaper.navatelangana.com/

## వివిధ రంగాలలో నైపుణ్యాలను పెంచుకోవాలి



ప్రజాపక్షం/ ఖమ్మం సిటీ : విద్యార్థినులు వివిధ రంగాలలో తమ నైపుణ్యాలను ప్రదర్శించి తాము ఎంచుకున్న ఆయా రంగాలలో రాణించి తమపై ఆధారపడ్డ కుటుంబాలకు చేయూతనివ్వాలని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా॥ జి. పద్మావతి తెలిపారు. మంగళవారం నగరంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో టాస్క్ ఆధ్వర్యంలో కెరీర్ కౌన్సిలింగ్, టాస్క్ ఓరియంటేషన్ దేను నిర్వహించారు. టాస్క్ రిసోర్స్‌పర్సన్ బాలు మాట్లాడుతూ ఇంటర్వ్యూ, స్కిల్స్, సాఫ్ట్‌వేర్ కోర్సుల్లో సంబంధించిన వాటిపై ఆయన శిక్షణ నిచ్చారు. ఈ కార్యక్రమంలో టిఎస్‌కెసి కో ఆర్డినేటర్ కె. నర్సింహారావు, టాస్క్ ఎఫ్‌టిఎం సిహెచ్ కవిత, అధ్యాపకులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో నూతన విద్యార్థినిలకు ఘనస్వాగతం



మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ను కళాశాల ప్రిన్సిపాల్ డా.జి.పద్మావతి, అధ్యాపక బృందం విద్యార్థినులు ఘనంగా స్వాగతించారు. ఈ సందర్భంగా మంత్రి అజయ్ కుమార్ మాట్లాడుతూ, మహిళలు చదువుకొని జ్ఞానంతో పాటు ధృతిని పొందితేనే ' మహళా సాధికారత "ను సాధించగలరని, సాధికారతతో పాటుఆత్మస్థైర్యాన్ని కూడా కలిగి ఉండాలని ఉద్బో ధించారు. అందుకు ఉదాహరణగా ప్రపంచములో ప్రసిద్ధిగాంచిన భారత ప్రధాని ఇందిరాగాంధీ, తమిళనాడు ముఖ్యమంత్రి జయలలిత, ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి మాయావతి, పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమత బెనర్జీ మొదలయిన మహిళలను నేటి మహిళలు ముఖ్యంగా విద్యార్థినులు స్ఫూర్తిని పొందాలని కోరారు. మహిళలు రాజకీయాల్లో ప్రవేశించి స్వతంత్రంగా ఎదిగినప్పుడే సమాజంలో లంచగొండితనం, వారసత్వ రాజకీయాల వంటి రుగ్మతలు తొలుగుతాయన్నారు. 2021-22 విద్యా సంవత్సరంలో వివిధ సబ్జెక్టులలో పిజి సీట్లు పొందిన విద్యార్ధులకు మంత్రి మెమొంటోలు అందించారు. మేయర్ పునుకొల్లు నీరజ విద్యార్థినులు విద్యతోపాటు అన్ని రంగాల్లోను రాణించాలని ఆకాంక్షించారు.ఐబియమ్ సీనియర్ ఎనలిస్ట్ ప్రతాపనేని నవీన్ మహిళా డిగ్రీ కళాశాలకు కంపెనీ సోషల్ రెస్పాన్సిబులిటీ (సియస్ఆర్) కింద 20-21. విద్యాసంవత్సరానికి రూ. 3,70,000 లక్షలను. 21-22 విద్యా సంవత్సరానికి 4 లక్షలను కళాశాల ప్రిన్సిపాల్ కు అందజేశారు. అంతేకాక మహిళా కళాశాల పూర్వవిద్యార్థి అయిన తన స్వర్గీయ మల్లిక పేరిట మల్లికా ఛారిటబుల్ ట్రస్ట్ నుండి ప్రతి ఏటా ఇద్దరు విద్యార్థులకు అందచేసే ప్రోత్సాహకాలను అందించారు

' జనవిజ్ఞాన వేదిక మూఢనమ్మ కాలను నిర్మూలించే క్రమంలో భాగంగా కళాశాల వేదికపై మ్యాజిక్ కార్య క్రమాలను నిర్వహించారు. అందులో భాగంగా మాయలు, మంత్రాలు, ఆ మొదలైనవన్నీ అభూతకల్పనలేయని మానవులకు అతీతశక్తు లేవీ ఉండవన్నారు. విద్యార్థులచే గాజు పెంకులపై నడిపించారు.



# ఉమెన్స్ కాలేజీలో ఓరియంటేషన్ డే

**ఖమ్మం టౌన్, వెలుగు:** సిటీలోని ఉమెన్స్ డిగ్రీ కాలేజీలో మంగళవారం టీఎస్ కేసీ ఆధ్వర్యంలో ఓరియంటేషన్ డే నిర్వహించారు. ప్రిన్సిపాల్ డా. జి.పద్మావతి, టాస్క్ రీసోర్స్ పర్సన్ బాలు పలు అంశాలను వివరించారు. ఇంటర్వ్యూ స్కిల్స్, సాఫ్ట్‌వేర్ కోర్స్ కు సంబంధించి హెచ్ టీఎంఎల్, డీబీఎంఎస్, జావా, ట్యాలీ తదితర అంశాలపై శిక్షణ ఇచ్చారు. టీఎస్ కేసీ కో ఆర్డినేటర్ కె నరసింహారావు, సీహెచ్ కవిత పాల్గొన్నారు.

వెలుగు Wed, 23 November 202
https://epaper.v6vel

# టిఎస్‌కెసి టాస్క్ ఆధ్వర్యంలో అవగాహన



**ప్రజాపక్షం/ ఖమ్మం సిటీ :** నగరంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ఖమ్మంలో టిఎస్‌కెసి టాస్క్ ఆధ్వర్యంలో ఇంటర్వ్యూ స్కిల్స్ పై కోకోకోలా కంపెనీ ఆధ్వర్యంలో బుధవారం అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా॥ జి. పద్మావతి పాల్గొని మాట్లాడారు. ప్రతి ఒక్కరికి ఉద్యోగం సాధించాలంటే ఇది తప్పనిసరిగా అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఎంతో ఉందని తెలిపారు. సమయస్ఫూర్తితో కలిగిన నైపుణ్యత కలిగి ఉండాలని, సాఫ్ట్‌స్కిల్స్, కమ్యూనికేషన్ స్కిల్స్, టెక్నికల్ స్కిల్స్, రెస్యూమ్ ప్రిపరేషన్ టిప్స్ ఎంతో చక్కగా టాస్క్‌రిసోర్స్ పర్సన్ బోధిసత్వ వివరించారన్నారు. విద్యార్థులందరికీ ఇంటర్వ్యూ అంటే భయాన్ని తొలగించే ఉద్యోగం సంపాదించాలనే ధైర్యాన్ని ప్రతి ఒక్కరూ కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో టిఎస్‌కెసి కో ఆర్డినేటర్ కె. నర్సింహారావు, పిటిఎం సిహెచ్ కవిత, అధ్యాపకులు పాల్గొన్నారు.

# ‘టాస్క్’ ఆధ్వర్యంలో శిక్షణ

ఖమ్మం ఎడ్యుకేషన్, నవంబర్ 22: నగరంలోని బొమ్మ ఇంజినీరింగ్ కళాశాలలో మంగళవారం ‘టాస్క్’ ఆధ్వర్యంలో ఇంజినీరింగ్ చివరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు కమ్యూనికేషన్ స్కిల్స్‌పై శిక్షణా కార్యక్రమం జరిగింది. ‘క్యాంపస్ టు కార్పొరేట్’లో భాగంగా నిపుణులు శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో కళాశాల చైర్మన్ రాజేశ్వరరావు, వైస్ చైర్మన్ బొమ్మ సత్యప్రసాద్, సెక్రటరీ ఊదారు శ్రీధర్, టాస్క్ కో–ఆర్డినేటర్ దినేశ్ పాల్గొన్నారు.

# ఇంటర్వ్యూ స్కిల్స్‌పై అవగాహన సదస్సు



**ఖమ్మం జిల్లా ప్రతినిధి, నవంబర్ 23(నినాదం న్యూస్) :** ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాల, ఖమ్మం నందు టీ.ఎస్. కే.సి – టాస్క్ ఆధ్వర్యంలో ఇంటర్వ్యూ స్కిల్స్ పై కోకోకోలా కంపెనీవారు అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి పద్మావతి మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి జాబ్ సంపాదించాలి అంటే ఇది తప్పనిసరిగా ఎక్కవలసిన మెట్టు అని, ఎంత సమయ స్ఫూర్తితో కూడిన నైపుణ్యత కలిగి ఉండాలని, సాఫ్ట్ స్కిల్స్ కమ్యూనికేషన్ స్కిల్స్ టెక్నికల్ స్కిల్స్, రెస్యూమ్ ప్రిపరేషన్ టిప్స్ ఎంతో చక్కగా టాస్క్ రిసోర్స్ పర్సన్ బోధిసత్వ చక్కగా వివరించారు అని, ఈ క్లాసు విద్యార్థులందరికీ ఇంటర్వ్యూ అంటే భయాన్ని తొలగించే జాబ్ సంపాదించాలని ధైర్యాన్ని ప్రతి ఒక్క విద్యార్థికి అందజేసినందుకు కృతజ్ఞత తెలియజేస్తూ మరెన్నో ఇలాంటి టాక్స్ కార్యక్రమాలు జరపాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో టి .ఎస్. కే .సి కోఆర్డినేటర్ కే నరసింహారావు, సిహెచ్. కవిత, అధ్యాపకు బృందం పాల్గొన్నారు.

నినాదం Ninadam Main - 24 Nov 2022 - Page 8

# మిషన్ భగీరథ అద్భుతమైన పథకం

**ప్రజాపక్షం/ ఖమ్మం సిటీ :** మిషన్ భగీరథ అద్భుతమైన పథకమని మిషన్ భగీరథ రూరల్ వాటర్ సప్లయ్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీరు అతిమాముల హిమ సమీర తెలిపారు. బుధవారం నగరంలోని మహిళా డిగ్రీ కళాశాలలో సెమిస్టర్ సైన్స్ విద్యార్థులకు



వాటర్ రిసోర్స్ మేనేజ్‌మెంట్ సిలబస్, మిషన్ భగీరథ పథకం గురించి ఆమె వివరించారు. తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి ఇంటికి రక్షిత మంచినీటిని అందించాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం 2016లో మిషన్ భగీరథను ప్రారంభించిందన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డా॥ జి. పద్మావతి మాట్లాడుతూ మిషన్ భగీరథ పథకం ద్వారా ఇంటింటికి స్వచ్ఛమైన తాగునీటిని అందిస్తున్నారని తెలిపారు. మిషన్ భగీరథ పథకాన్ని ఆవిష్కరించడం ఎంతో అభినందనీయమన్నారు. అనంతరం వృక్షశాస్త్ర అధ్యాపకులు పి.కృష్ణవేణి, విద్యార్థులు హిమ సమీరను ఘనంగా సత్కరించారు. ఇదిలా ఉండగా కళాశాలలో టిఎస్‌కెసి, టిఎస్‌కె ఆధ్వర్యంలో కెరీర్ కౌన్సిలింగ్, టాస్క్ ఓరియంటేషన్‌డేను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డా॥ జి. పద్మావతి, టాస్క్ రిసోర్స్ పర్సన్ బాలు పాల్గొని పలు అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.

# ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో ప్రపంచ ఎయిడ్స్ వ్యాధి నిర్మూలన దినోత్సవం

**ఖమ్మం జిల్లా ప్రతినిధి, డిసెంబర్01( నినాదం న్యూస్)**

ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు ప్రపంచ ఎయిడ్స్ వ్యాధి నిర్మూలన దినోత్సవం సందర్భంగా కళాశాల నుంచి పెవిలియన్ గ్రౌండ్ వరకు ర్యాలీ నిర్వహించారు .ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ జి. పద్మావతి మాట్లాడుతూ ఎయిడ్స్




వ్యాధి పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. ఎన్ఎస్ఎస్ యూనిట్1 ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ మార్జియానా మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధి గురించి నిరక్షరాస్యులకు అవగాహన కల్పించాలని అన్నారు. ఎన్ఎస్-ఎస్ యూనిట్2 ప్రోగ్రాం ఆఫీసర్ రామ కుమారస్వామి మాట్లాడుతూ విద్యార్థులు ప్రతి ఒక్కరు వ్యాధి నిర్మూలనకు కృషి చేయాలన్నారు .ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ వెంకటేశ్వరరావు, ఐక్యూఏ సి కోఆర్డినేటర్ రాకేష్ అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.